

Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com గురువారం 01 మే 2025 సంపుటి :2 సంచిక: 217 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




02

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

- తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది

- విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**
కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు- కుల గణన చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు.



సింహాచలం ఘటనపై రాష్ట్రపతి,
ప్రధాని దిగ్భ్రాంతి మృతుల కుటుంబాలకు సానుభూతి
2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ
ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్

# సింహాచలం లో ఘోర ప్రమాదం ఏడుగురు మృతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**
సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు.

మిగతా 2 లో



2 లో

## డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

- అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం

- న్యాక్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి

## ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

- ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం

**శ్రీనగర్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**
జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ-బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా స్పందించి ధీటు-గా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ - పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి.

మిగతా 2లో

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

మళ్లీ మమ్మెలనే విలన్ అంటావా

ఏం చేస్తున్నామో..

చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది

కెసిఆర్ విమర్శలను

తిప్పికొట్టిన సిఎం రేవంత్





2 లో

## జనాభా లెక్కలతోనే కులగణన

కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం

సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ

వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య



2 లో

## ఆర్టీసీలో సమ్మె సరికాదు.. ఇప్పుడా పరిస్థితి లేదు

సమస్యలపై కలిసి చర్చించుకుందాం

రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**
ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె పునరాలోచించాలని అన్నారు.

మిగతా 2 లో

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది

మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు

కేంద్రమంత్రి బండి సంజయ్



2 లో

మొదటి పేజీ తరువాయి

# సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

మొదటి పేజీ తరువాయి

# కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

మేము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత -టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉంటు-ందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకోరాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని అమరవీరులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటు-ంబీకులు తన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు- వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

# ఆర్టీసీలో సమ్మె సరికాదు.. ఇప్పుడా పరిస్థితి లేదు

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని.. డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీ-స్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని...ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ టెన్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్‌ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్‌ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు-చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీారెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్దతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లెవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన ఈ కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసమే సర్వేలు నిర్వహిస్తూ తమకు అనుకూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించే చూపే ప్రయత్నం చేశాయని.. తద్వారా సమాజంలో కులాల మధ్య కుమ్ములాటలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ- రాబోయే జనాభా లెక్కింపులో కుల గణను చేర్చాలని ఈరోజు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజ&ఝప్తి చేస్తున్నట్లు- తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రలు భారత్‌తో పాటు- దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

మొదటి పేజీ తరువాయి

# జనాభా లెక్కలతోనే కులగణన

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(తెలంగాణ వీణ)::**

దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల పక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

మొదటి పేజీ తరువాయి

# డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అధిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷-న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మేస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరించందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు-చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళు న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాక్ అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

## అలోక్ జోషి ఛైర్మన్‌గా నియామకం

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు- ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు.ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.

# మోహన్ బాబుకు సుప్రీం షాక్ ఉల్లంఘన కేసులో స్టేకు నిరాకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జ్‌షీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు..

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# పేదలకు అండగా ఉంటున్న సంద్రు శ్రీకాంత్,పేదింటి ఆడపడుచు పెళ్లికి 50 కేజీల బియ్యం అందజేత

తెలంగాణ వీణ/ చేగుంట.


మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌదరి శ్రీనివాస్, మల్లేష్,చంద్రం, రమేష్,సాయి, స్వామి,బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# తార్నాకలో మై హెల్త్ హాస్పిటల్ను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో పేద, మద్యతరగతి ప్రజలకు అందుబాలోకి వైద్యం

తెలంగాణ వీణ/తార్నాక:

తార్నాకలో నూతనంగా ఏర్పాటు చేసిన మై హెల్త్ హాస్పిటల్ను బుధవారం మాజీ మంత్రి హరీశ్రవు స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్రరావు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లు సేవా భావంతో పని చేయాలన్నారు. ఆపదలో వచ్చిన వారికి తప్పకుండా వైద్య అందించాలనీ సూచించారు.నిర్వాహకులు మాట్లాడుతూ మై హెల్త్ హాస్పిటల్ తార్నాకలో రెండవ బ్రాంచి, ఇది మల్టీ స్పెషాలిటీ కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ అయినప్పటికి పేద, మద్యతరగతి ప్రజలందరికి ఇక్కడి వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలందిస్తామన్నారు. తార్నాక చుట్టు ప్రక్కల ప్రాంతాలలోని పేద, మద్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించాలన్నదే తమ ఉద్దేశ్యం అన్నారు. కార్డియా, న్యూరో వంటి ఎమర్జెన్సీ సేవలను 24 గంటల వైద్య సదుపాయం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ పునీత్, యూరాలజిస్టు డాక్టర్ జయంత్రెడ్డి, డాక్టర్ కృష్ణచైతన్య, డాక్టర్ ప్రేమకుమార్ తదితరులున్నారు.







# నీటి సమస్యను పరిష్కరించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ వీణ /చేగుంట

మెదక్ జిల్లా చేగుంట మండలం వడియరం గ్రామంలోని 8వ వార్డు దుర్గమ్మ కాలనీలోని నీటి సమస్య ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయి కుమార్ గౌడ్ ద్వారా దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,కి తెలపగా వెంటనే స్పందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి పంచాయితీ కార్యదర్శి విజయ్ పాల్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు నీటి సమస్య ను పరిష్కరించినదుకు కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు





# పదవ తరగతి ఫలితాలలో విజయ హైస్కూల్ ప్రభంజనం

తెలంగాణ వీణ, కాప్రా:


కాప్రా లోని విజయ హైస్కూల్లో గత 35 సంవత్సరాలుగా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ...ఈ సంవత్సరం కూడా పదవ తరగతి ఫలితాలలో విజయదుందుభి మోగించి ప్రభంజనం సృష్టించింది.ఫలితాలలో అగ్రగామిగా తిరుగులేని విద్యాబోధనలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా 100కు 100% అత్యుత్తమ ఫలితాలతో దూసుకువెళ్తుంది. “నిరంతరశ్రమ, అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయబృందం,చక్కని బోధనా తరగతులే ఫలితాలకు నిదర్శనం”అని పాఠశాల చైర్ పర్సన్ కార్యదర్శి కొప్పునూరి బసప్ప తెలిపారు.అత్యుత్తమంగా విద్యార్థులు సాధించిన 600కు పి .ఈశ్వర్-584,పి.సత్యప్రసాద్-581,టి.సర్విత-580, టి.గగన్ తేజ్-577, బి.వశీకరన్-577, బి.ప్రతీక-577, యం.సంజన-577,యం.సంఘమిత్ర-576, జె.జిష-574,రాగిణిపాల్-573తో పాటు 600కు 500మార్కుల కు పైన 90 మంది విద్యార్థులు సాధించారు.. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకఅధ్యక్షురాలు కొప్పునూరి విజయలక్ష్మి,కరెస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్,డైరెక్టర్ వీణ,ప్రిన్సిపల్ దేవినేని వెంగబాబు ప్రధానోపాధ్యారాలు పద్మావతి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఐసిఎస్ఈలో ఉత్తమ ఫలితాలు సాధించిన అరబిందో స్కూల్

తెలంగాణ వీణ/తార్నాక:

ఓయూ క్యాంపస్ ఎన్సిసి వద్ద ఉన్న శ్రీ అరబిందో ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 2025 సంవత్సరానికి ఐసిఎస్ఈలో 100శాతం ఫలితాలను సాధించారు. ఈ సంవత్సరం దారా శ్రీ హర్ష 95.5 శాతం, ప్రతాజైన్ 93.7 శాతం, నితిన్ శ్రీరామ్ రిషీ, మాహికా 92.7 శాతం, ప్రిషా మాల్దే 90.4 శాతం మార్కులు సాధించి తదితరులు స్కూల్ టాపర్స్ గా నిలిచారు. దీంతో పాటుగా మరికొందరు విద్యార్థులు కొన్ని సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులను సాధించారు.ఐఎస్సీ రిజల్ట్స్ విద్యార్థులు ప్రతిభ కనభరిచారు. ఎం. వంశీకృష్ణ 90.6 శాతం, మాడ్గుల వనమాయి89.6 శాతం స్కూల్ టాఫర్స్ నిలిచారు.






# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నారాయణ పాఠశాల విద్యార్థుల విజయభేరి

తెలంగాణ వీణ/నాచారం:

నారాయణ పాఠశాల విద్యార్థులు పదవతరగతి పరీక్షా ఫలితాల్లో విజయభేరి మ్రోగించారు. 2024.2025 సంవత్సరానికి మొత్తం 195 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలకు హాజరయ్యారు. బుధవారం వెల్లడయిన పరీక్షా ఫలితాల్లో సాయిహంసిని స్టేట్ సెకండ ర్యాంక్, జాయ్ దీప్, కృష్ణరేవంత్, ఆర్వన్, షర్మిత అత్యుత్తమ మార్కులు సాధించారు.ఈ సందర్భంగా నారాయణ స్కూల్స్ జియం గోపాల్ రెడ్డి, పాఠశాల ఏ జీ ఎమ్ బాల పరమేశ్వర రావు,పాఠశాల ప్రధానోపాధ్యా యులు,ఆర్ ఎన్ డి హెడ్స్, హైస్కూల్ కో ఆర్డినేటర్ మహ్మద్ అజాద్, ఆకడమిక్ డీన్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసించి, పుష్పగుచ్చాలనిచ్చి వారిని సన్మానించి, అభివంధించారు. నారాయణ పాఠశాల విద్యార్థులు ఇటువంటి ఫలితాలతో మున్ముందు ఎన్నో సాధించాలని విద్యార్థులకు సందేశాన్నిచ్చారు.



# టీఎస్ఐఐసీ ఖాళీ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడాలని వినతి...

తెలంగాణవీణ, మౌలాలీ

మౌలాలీలోని పరిశ్రమనగర్ కాలనీ టీఎస్ఐఐసీ కాలనీలోని సర్వే నెంబరు 362,363, 367/1లోని ఖాళీ స్థలాలను కబ్జాదారులను నుంచి కాపాలని కోరుతూ కాలనీవాసి యం. డి. ఖమురు జమా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. తమ కాలనీలోని ఖాళీ స్థలాపై కాలనీలోని రియల్టర్లు, బిల్డర్లు , ఫైనాన్సియర్లు కలిసి స్థలాలను కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారనీ, టీఎస్ఐఐసీ కాలనీ, కార్బన్ కంపెనీ ఎదురుగా కోట్ల రూపాయల విలువ చేసే ఖాళీ స్థలాలున్నాయనీ, కార్బన్ కంపెనీ ఎదురుగా ఉన్న మూడు ప్రదేశాల్లో ఒక గ్రీనరీ పేరుతో కబ్జా చేశారనీ, మిగిలిన రెండు స్థలాలను ప్రస్తుతం క్లీన్ చేసి కబ్జా చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ఇక్కడి కాలనీ ఖాళీ స్థలాలలో కాలనీ మహిలలకు కుట్టుమిషన్ సెంటర్, యువకులకోసం వ్యాయమశాల, క్రీడాలకోసం ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కోరారు. కాలనీలోని ఖాళీ స్థలాలను కబ్జాల బారీన పడకుండా కాలనీ ప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.




# విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

- మహమ్మద్ షబ్బీర్ ఆలీ

తెలంగాణ వీణ న్యూస్ హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించామని, జిల్లాకు ఒకటి ఇంటగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మొదలు పెట్టామని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ అన్నారు.10వ తరగతి ఫలితాల విడుదల మరియు బసవేశ్వర జయంతి కార్యక్రమాల్లో ఆయన, సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి, వేదికపై ప్రసంగించారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పెంచే కార్యక్రమం చేపట్టాలని గ్రామ గ్రామాన తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా కౌన్సిలింగ్ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి అన్నారు. ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు. కానీ ఇకపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారని వెల్లడించారు. కుల వ్యవస్థను వ్యతిరేకించి%ొ%సమానత్వాన్ని ప్రబోధించిన అభ్యుదయవాది శ్రీ బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళు అర్పించారు.



# రైతు ఏడ్చిన రాజ్యం ఉండదు.

## పంతుల్లను రోడ్ల మీద వేసిన పాలన సాగదు.

వెంటనే తెలంగాణ యూనివర్సిటీలల్లో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. వారి సమస్యలను పరిష్కరించాలి.

మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు, ఈటెల రాజేందర్.

**తెలంగాణ వీణ/ఓయూ:**

పార్ట్ టైం అధ్యాపకులు ఉద్యోగ భద్రతకై తొమ్మిదో రోజులో భాగంగా మహాధర్న కార్యక్రమాన్ని ఆల్ తెలంగాణ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై ప్రసంగిస్తూ ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఉండదు, రైతు ఏడ్చిన రాజ్యం ఉండదు, బడి చెప్పే పంతుల్లు రోడ్లకు ఎక్కించిన పాలన ఆగదు అని వివరించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్దపెద్ద మాటలు మాట్లాడడం, రెచ్చగొట్టడం ప్రజా నాయకుని లక్షణం కాదని తెలియజేస్తూ, అధికారంలోకి వచ్చాక ప్రజల మేలు గురించి ఆలోచించే నాయకత్వమే సుదీర్ఘకాలం వర్ధిల్లుతుందని వివరించాడు. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీ పార్ట్- టైం అధ్యాపకుల గురించి వాగ్దానాలు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీలు ఇచ్చి నేడు వారి జీవితాలను రోడ్ల మీద వేసే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలు అత్యంత దుర్మార్గమని వివరించాడు. న్యాయమైన యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చాడు.మరో వక్త సామాజిక ఉద్యమకారులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు, టైగర్ ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ న్యాయమైన పార్ట్ టైం టీచర్ల అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై రెండు రోజులలో సీఎం గారితో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకునేటట్టు చర్చిస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్లకు మరియు టీచర్లకు అనుభవమే అత్యంత ముఖ్యమైన గీటురాయని తెలియజేస్తూ, పార్ట్ టైం టీచర్స్ అందరినీ పర్మినెంట్ చేయాలని ప్రసంగించారు.సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు అబ్బాస్, ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకులు ఎం. శ్రీనివాస్, పిడిఎస్యు జాతీయ నేత పి. మహేష్ లు మాట్లాడుతూ, శ్రమదోపిడిలో భాగంగా ప్రభుత్వాలు, యూనివర్సిటీ యంత్రాంగాలు తీసుకొచ్చిన అటువంటి అత్యంత దోపిడీ విధానం ఈ పార్ట్ టైం అధ్యాపక నియామకమని తెలియజేశారు. ఇటువంటి అన్యాయమైన, దుర్మార్గమైన చర్య వల్ల పనిచేసేటటువంటి అధ్యాపకులు అత్యంత ఆవేదనకు, ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. ఈ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ న్యాయమైన పోరాటానికి తమ మద్దతు ఉంటుందని, పరిష్కారం దిశగా ఉద్యమం ముందుకు కొనసాగేలా ఉంటామని మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో









నాయకులు డా౹౹ బోనకుర్తి సోమేష్, డా౹౹ జానకి రామ్ రెడ్డి,డాక్టర్ జూలు నాగేశ్వర్ డా౹౹ నలిగంటి శరత్, డా. యుగంధర్, డా. ఎస్వీ రత్నం, డా.దుబ్బ రంజిత్ తదితరులు పాల్గొన్నారు, ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుంచి మహిళా అధ్యాపకులు బోనాలు ఎత్తుకొని, డప్పులు కొడుతూ, పోతరాజు వేషం వేసి విభిన్న రూపంలో కళా రూపాలతో, నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ గేట్ నెంబర్ : 2 దగ్గర ఉత్సాహపరితంగా మహాధర్నా కార్యక్రమం జరిగింది. వెంటనే తమ సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని ముక్తకంఠంతో నినదించారు.

# టెన్త్ ఫలితాల్లో విద్యామందిర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**తెలంగాణ వీణ/ఓయూ:**

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి బుధవారం విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో శాంతినగర్ లోని విద్యామందిర్ స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.

ఇందులో కలసి హారిక 544 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ శ్రేణీలో, అమీనా బేగం, తబస్సుమ్ బేగంలు 522, మంద ఉషాశ్రీ 511, మహ్మద్ బషీరుద్దీన్ 498, చరణ్ కుమార్ 506, ప్రజల కోసం ప్రగతి కోసం

### ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్ ధర్నా

తెలంగాణ వీణ/నాచారం: చర్లపల్లి రైల్వేస్టేషన్ 450 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం పూర్తి జరిగి ప్రధాని నరేంద్రమోడీచేప్రారంభం అయ్యి మూడు నెలలైనా రాష్ట్ర ప్రభుత్వం రైల్వేస్టేషన్ కు రవాణా సౌకర్యం కల్పించక పోవడాన్ని నిరసిస్తూ...అలాగే ప్రధాన రహదారి వెంబడి వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడానికి ఖండిస్తూ...పలు డిపోల నుండి (ఘట్ కేసర్ నుంచి, ఎల్ బీ నగర్ నుంచి, ఈసీఐఎల్ నుంచి, ఉప్పల్ నుంచి, సికింద్రాబాద్ నుంచి) చర్లపల్లి కి బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద బిజెపి రాష్ట ఉపాధ్యక్షులు ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్ తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లం చంద్రమౌళి,రాజిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, గంధమల్ల గోపి, యోగేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్, మంజులవాణి, పార్వతి, కల్పనా మరియు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫాతిమా 490 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

### వంద శాతం ఉత్తీర్ణత సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.

1976లో డా. కె సాలమన్ దూర దృష్టితో విద్యామందిర్ స్కూల్ ప్రారంభించబడి దాదాపు 50 ఏళ్ల కాలం పూర్తి చేసుకుంటుందన్నారు. ఆయనను స్మరించుకుంటూ గర్వంగా స్వర్ణోత్సవాలను జరుపుకుంటుందన్నారు. గత యాభై ఏళ్లుగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా పాఠశాల అత్యుత్తమ ఫలితాలను సాదిస్తూ సుస్థిరమైన స్థానాన్ని





సంపాదించుకుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ, సాంస్కృతికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

# 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నేడు తమ నిరవధిక సమ్మెను విరమణ..

**తెలంగాణ వీణ/ఓయూ:**

తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నేడు తమ నిరవధిక సమ్మెను విరమించారు. తాము చేస్తున్న నిరవధిక సమ్మె వల్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో విద్యావ్యవస్థ స్తంభించిపోయి కుంటుపడిందన్నారు. తాము చేస్తున్న నిరవధిక సమ్మెకు సీఎం రేవంత్ రెడ్డి స్పందించి స్కెల్ లో కూడినటువంటి ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తాత్కాలికంగా సమ్మెను విరమించాలని సూచించడం జరిగిందన్నారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతానికి తమ సమ్మెను విరమిస్తున్నామని ప్రకటించారు. రెండు నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం నుంచి ఖచ్చితమైన జీవో విడుదల అవ్వని పక్షంలో మరల నిరవధిక దీక్షకు కూర్చుంటామని తెలిపారు.ఉస్మానియా యూనివర్సిటీ కార్యక్రమంలోనాయకులు డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ పరుశు రాం డాక్టర్ కుమార్ డాక్టర్ ఉపేందర్ డాక్టర్ విజేందర్ రెడ్డి. డాక్టర్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు డాక్టర్ వినీత పాండే, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ కవిత,డాక్టర్ కృష్ణయ్య డాక్టర్ తిరుపతిఅంతా ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.






# టెన్త్ ఫలితాల్లో విద్యామందిర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**తెలంగాణ వీణ/ఓయూ:**

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి బుధవారం విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో శాంతినగర్ లోని విద్యామందిర్ స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.ఇందులో కలసి హారిక 544 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ శ్రేణీలో, అమీనా బేగం, తబస్సుమ్ బేగంలు 522, మంద ఉషాశ్రీ 511, మహ్మద్ బషీరుద్దీన్ 498, చరణ్ కుమార్ 506, ఫాతిమా 490 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.వంద శాతం ఉత్తీర్ణత సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.1976లో డా. కె సాలమన్ దూర దృష్టితో విద్యామందిర్ స్కూల్ ప్రారంభించబడి దాదాపు 50 ఏళ్ల కాలం పూర్తి చేసుకుంటుందన్నారు. ఆయనను స్మరించుకుంటూ గర్వంగా స్వర్ణోత్సవాలను జరుపుకుంటుందన్నారు. గత యాభై ఏళ్లుగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా పాఠశాల అత్యుత్తమ ఫలితాలను సాదిస్తూ సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ, సాంస్కృతికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దుతున్నామని వివరించారు.



















# యువతకు క్రికెట్ శిబిరం

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

నేటి తరం యువతలో పోటీతత్వాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో గ్రామంలో నాయకులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో 19 సంవత్సరాలు లోపు వయసు గల యువ క్రీడాకారులకు క్రికెట్ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్టుగా తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



తెలంగాణ వీణ

# జనరల్

NEWS

గురువారం 01 మే 2025

## ప్రధాని మోడీ రష్యా పర్యటన రద్దు

### విక్టరీ వేడుకల్లో పాల్గొనడం లేదని వెల్లడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(తెలంగాణ వీణ:**

ప్రధానమంత్రి మోదీ రష్యా పర్యటన రద్దయ్యింది. మే నెలలో రష్యా నిర్వహించనున్న విక్టరీ డే వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడం లేదని వెల్లడైంది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రకటించింది. భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మాస్కో పర్యటనకు మోదీ వెళ్లడం లేదని తెలుస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డేపేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుంది. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో మే 9న భారీ స్థాయిలో సైనిక కవాతు నిర్వహిస్తారు. 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మిత్ర దేశాధినేతలను పుతిన్ (÷ఎశెపస షష) ఆహ్వానించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోదీకి ఆహ్వానం అందింది. ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఇస్కాన్ నేత చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్

**ఢాకా,ఏప్రిల్30(తెలంగాణ వీణ:**

బంగ్లాదేశ్‌లో దేశద్రోహం కేసులో అరెస్ట్ అయిన హిందూ నేత చిన్మోయ్ కృష్ణ దాస్‌కి బంగ్లాదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇస్కాన్ మాజీ నాయాకుడు, బంగ్లాదేశ్ సమ్మిలిత్ సతానత జాగ్రన్ జోట్ ప్రతినిధి అయిన దాస్‌ని నవంబర్ 25న ఢాకా ఎయిర్ పోర్టులో అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే కారణంగా అతడిపై దేశద్రోహ కేసు నమోదు చేశారు. తాజాగా, ఆయనకు జస్టిస్ ఎండీ అటోర్ రెహమాన్, జస్టిస్ ఎండీ అలీ రెజాలతో కూడిన ధర్మాసనం బెయిల్‌ని మంజూరు చేసింది. గతేడాది ఆగస్టులో విద్యార్థుల హింసాత్మక ఉద్యమం తర్వాత షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్ పారిపోయి వచ్చారు. ఆ తర్వాత, బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అయితే, షేక్ హసీనా గద్దె దిగిన తర్వాత, బంగ్లా వ్యాప్తంగా మైనారిటీ-లు, ముఖ్యంగా హిందువులు టార్గెట్‌గా దారుణమైన హింస చెలరేగింది. హిందువుల ఇళ్లు, ఆస్తులు, వ్యాపారాలు, గుడులను మతోన్మాదులు టార్గెట్ చేసి దాడులకు పాల్పడ్డారు. ఆ సమయంలో ఈ హింసకు వ్యతిరేకంగా చిన్మోయ్ కృష్ణ దాస్ మైనారిటీల హక్కుల కోసం నినదించారు. ఈ నేపథ్యంలో అతడిని సైలెంట్ చేసేందుకు యూనస్ సర్కార్ దేశద్రోహ కేసు పెట్టింది. పలు సందర్భాల్లో అతడి బెయిల్‌ని కింది కోర్టులు తోసిపుచ్చుతూ వచ్చాయి. అతడి తరుపున వాదించడానికి కూడా లాయర్ రాని పరిస్థితి నెలకొంది. ముస్లిం బార్ అసోసియేషన్ అతడి తరుపున వాదించవద్దని హెచ్చరికలు కూడా జారీ చేసింది. నవంబర్ 27న చట్టోగ్రామ్(చిట్టగాంగ్) కోర్టు వెలుపల దాస్ అనుచరులు, అధికారులకు మధ్య హింసాత్మక ఘర్షణ జరిగింది. ఇందులో ఒక న్యాయవాది మరణించారు. అతడి అరెస్ట్‌పై భారత్ కూగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటన రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడానికి కారణమైంది.

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

### టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

## ఎక్స్‌ప్లోజివ్ ఘటనలో కోటి పరిహారం

### కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న కంపెనీ

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న జరిగిన భారీ పేలుడు ఘటనలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం విషాదం రేపింది. దీంతో మృతుల కుటుంబాలకు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అలాగే, బాధిత కుటుంబంలో ఒకరికి కంపెనీలో శాశ్వత ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా కంపెనీ అంగీకరించింది. యాదాద్రి జిల్లాలోని మోటకొండూరు మండలం కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లోని 18ఏ బ్లాక్ భవనంలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. క్వారీల్లో వినియోగించే బాంబుల ముడిసరకును ఈ పరిశ్రమలో తయారు చేస్తారు. ఘటన సమయంలో భవనంలో మొత్తం తొమ్మిది మంది కార్మికులు ఉండగా.. ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## చున్నీ మెడకు చుట్టుకుని యువతి దుర్మరణం

**అనకాపల్లి,ఏప్రిల్30(తెలంగాణ వీణ:**

చున్నీ మెడకు చుట్టుకుని బిగుఉకు పోవడంతో యువతి మృతి చెందింది. భర్తకు ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఆవిరయ్యింది. వివరాల్లోకి వెళితే..భర్తకు ఉద్యోగం రావడంతో కొత్త జీవితం ప్రారంభించాలని కలలుగన్న యువతిని చున్నీ రూపంలో మృత్యువు కబళించింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కేసనకుర్రుకు చెందిన కళ్యాణపు రామదుర్గ (28)కు కోనసీమ జిల్లా పోలవరానికి చెందిన విన్నకోట మోహన్‌కృష్ణతో 9 నెలల క్రితం వివాహం జరిగింది. మోహన్‌కృష్ణకు అచ్యుతాపురం సెజ్‌లో ఉద్యోగం రావడంతో దంపతులు ఇక్కడకు సమీపంలోనే ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. సోమవారం రామదుర్గకు చెవి నొప్పిగా ఉండటంతో రాత్రి 7 గంటలకు భర్త ఆమెను ఆసుపత్రికి బయలుదేరారు. వారి బైక్ హరిపాలెం వచ్చిన సమయంలో రామదుర్గ వేసుకున్న చున్నీ బైక్ వెనుకచక్రంలో పడి మెడను చుట్టేసింది. స్థానికులు గమనించేటప్పటికే ఆమె కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. వారు వెంటనే చున్నీని కత్తిరించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పెళ్లయిన 9 నెలలకే నూరేళ్లు నిండాయా అంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు చూపరులను కన్నీరుపెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రూప్-1పై సింగిల్ బెంచ్ విచారణ

### మార్కులు, హాల్ టిక్కెట్ వివరాలు ఇవ్వాలని ఆదేశం

### విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం సైతం బుధవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ.. వరుస హాల్‌టికెట్ల వారికి ఒకే మార్కులు వచ్చాయని, నిర్దేశించిన సమయానికి ప్రొవిజనల్ మార్కుల జాబితా ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. 20 రోజుల తర్వాత తుది మార్కులు వెల్లడించారని, ఆ 20 రోజుల్లో అవకతవకలు జరిగాయనే అనుమానంగా ఉందన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. మూల్యాంకన ప్రక్రియ గురించి టీజీపీఎస్సీని వివరాలు అడిగి తెలుసుకుంది. తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారని ప్రశ్నించింది. తెలుగులో రాస్తే తక్కువ మార్కులేశారన్న ఆందోళన ఉంది. జవాబులకు సంబంధించి ఏదైనా కీ పేపర్ ఉంటుందా? తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల కీ ఇచ్చారా?' అంటూ టీజీపీఎస్సీకి ప్రశ్నలు సంధించింది. కాగా.. కమిషన్ స్పందిస్తూ ఎవాల్యుయేటర్లకు ఎలాంటి కీ ఇవ్వలేదని తెలిపింది. రాతపూర్వక పరీక్ష కావడంతో కీ ఇవ్వడం కుదరదని, జవాబు పత్రాలు దిద్దిన వారు ఆయా సబ్జెక్టుల్లో నిపుణులని కోర్టుకు వివరణ ఇచ్చింది. అయితే, తెలుగులో ఎంతమంది రాశారో, ఎంత మంది ఎంపికయ్యారో వారి వివరాలు ఇవ్వాలని టీజీపీఎస్సీని కోర్టు ఆదేశించింది. ఈ పరీక్షతోపాటు- గత గ్రూప్-1 అభ్యర్థుల సమాచారం కూడా ఇస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. చాలా ఏళ్లుగా నిరుద్యోగులు గ్రూప్ - 1 కోసం ఎదురుచూస్తున్నారని, ఆలస్యం లేకుండా విచారణ ముగించాల్సి ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న బలగాలు

### జాతీయ జెండా ఎగురేసిన జవాన్లు

**ములుగు,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్టల్లో మావోయిస్టు నేతలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 9వ రోజుకు చేరుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కర్రెగుట్టలను భద్రతాబలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టపై పూర్తి పట్టును సాధించడంతో ఆపరేషన్ కగార్ సక్సెస్ అయింది. 10 వేలకు పైగా సాయుధ బలగాలలు ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయి. వేల అడుగుల ఎత్తులోని కర్రెగుట్టల్లో శిఖరం వరకు చేరుకున్న బలగాలు బుధవారం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ కనిపించాయి. సీఆర్‌పీఎఫ్ నేతృత్వంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సరిహద్దులోని కొత్తపల్లి నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పూజారికాంకేరు, నంబి, గల్గం, నడిపల్లి ల్లో పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపడుతున్నాయి. ఈ ఆపరేషన్ నేరుగా ఐబీ చీఫ్ రాయపూర్ నుంచి పర్యవేక్షించారు. ఇప్పటికే కర్రెగుట్టను పోలీసు భద్రతా బలగాలు అష్టదిగ్బంధనం చేసి ఆ ఏరియాల్లో మావోయిస్టులు అమర్చిన 150కు పైగా ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఆపరేషన్ తో పాత టీమ్ ను వెనక్కి రప్పించి.. రంగంలోకి కొత్త టీ-మ్ పంపిస్తున్నారు.

## ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

### ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం

**శ్రీనగర్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ-బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా స్పందించి ధీటు-గా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ - పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎలోవోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రలు భారత్‌తో పాటు- దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

### విబజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్

### విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది.ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది.డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు.

# కాళేశ్వరంపై విమర్శలు మానండి

### నిరుపయోగ ప్రాజెక్టుగా చిత్రీకరణ తగదు-ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి

**నిజామాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్ల దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా



గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విమర్శకు పదను పెట్టిందని అన్నారు. కాళేశ్వరంపై విమర్శలు మాని ఆ నీటిని ఉపయోగించాలని అన్నారు. ఏవైనా రిపేర్లు ఉంటే చేయాలని అన్నారు. అంతేగాని దానిని నిరుపయోగం చేసి నీటి సమస్యకు కారణం కారాదని అన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు

### ముందు జాగ్రత్తలు అవసమన్న అధికారులు

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు.

## ఎండాకాలంలో జాగ్రత్తలు అవసరం

### ప్రజలకు వైద్యుల సూచన

**ఆదిలాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే అకాల వర్షాలతో కొంత తగ్గినా మేలో ఎండలు మండిపోనున్నాయి. రానున్న రోజుల్లో పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరుగుతుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇటీవలి ఎండలకే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది.

# హెచ్.ఎం.ఎ.టి ఆధ్వర్యంలో ఘనంగా హెూమియో ఫెస్ట్



**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

హెూమియో వైద్య పితామహుడు డా.శామ్యూల్ హనిమన్ 270 వ జయంతిని పురస్కరించుకొని , హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం.ఎ.టి ) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్క రోజు ' హెూమియో ఫెస్ట్ 2౩25 ' కార్యక్రమం బుధవారం ఖైరతాబాద్ లోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఆడిటోరియం లో ఘనంగా జరిగింది. హెూమియో ఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.ఎన్.ఆర్.ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. పి.వి. నందకుమార్ రెడ్డి, సి.బి.ఐ మాజీ ఉప సంచాలకులు వి.వి.లక్ష్మీనారాయణ హాజరయి దీప ప్రజ్వలన చేసి డా.హానిమన్ మరియు డా.ఎన్.రామయ్య చిత్రపటాలకు నివాళులు అర్పించారు. హెూమియో వైద్య విద్యార్థుల్లో క్లినికల్ సామర్థ్యాలతో పాటు , సృజనాత్మక శక్తిని పోటీ తత్వాన్ని అలవాటు చెయ్యడమే ఈ హెూమియో ఫెస్ట్ ఉద్దేశం అని హెచ్.ఎం.ఎ.టి అధ్యక్షులు డా.కె.గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత హెూమియో వైద్యుడు , పూర్వ హెూమియో అదనపు సంచాలకులు డా.శివశంకర్ కూనపరెడ్డిని సన్మానించారు. ప్రముఖ హెూమియో వైద్యుడు , పూర్వ హెూమియో అదనపు సంచాలకులు డా.జి.జనార్ధన్ రెడ్డి , గెస్చర్స్ ద్వారా హెూమియోపతిక్ రెమెడీస్ సెలెక్ట్ చేసే అంశం పై ప్రత్యేక ప్రసంగం చేయగా , అనంతరం ఇండోర్ నుండి వచ్చిన ప్రముఖ హెూమియో వైద్యుడు డా. వైభవ్ జైన్ ఆగ్రో హెూమియోపతి పై డా.ఎన్ రామయ్య స్మారక ఉపన్యాసం చేసారు. ఈ హెూమియో ఫెస్ట్ లో సైంటిఫిక్ సెషన్స్ , పోస్టర్ ప్రెజెంటేషన్ , రీల్స్ , లైవ్ మెటీరియా మెడికా , స్లోగన్ లు మరియు క్విజ్ పోటీలకు తెలంగాణలోని అన్ని హెూమియో వైద్య కళాశాలల వైద్య విద్యార్థులు పాల్గొనగా , విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా హెచ్.ఎం.ఎ.టి తరపున ప్రతి హెూమియో కళాశాల నుండి బి.హెచ్.ఎం.యస్. ఫైనల్ ఇయర్ టాపర్ లకు డా.హనీమన్ అవార్డు అందజేసారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి పూర్వ కేంద్ర మంత్రి డా.సముద్రాల వేణుగోపాలాచారి మరియు ప్రముఖ సినీ దర్శకుడు , స్క్రీన్ ప్లే రైటర్ , మారుతి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా హెూమియో వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్ గౌరవ అతిథులుగా హాజరయిన ఈ కార్యక్రమం లో, హెచ్.ఎం.ఎ.టి . ఉపాధ్యక్షులు డా.కె.యస్. గుప్త, డా. ఆనందరావు మెన్ని , డా.మధు వారణాశి , డా. మాణిక్ ప్రభు, కోశాధికారి డా.వేణుగోపాల్ గౌరి , ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.ఆర్.గౌతమ్ , డా.చాముండేశ్వరి , డా.ఎన్.రామయ్య స్మారక ఉపన్యాసం స్పాన్సర్ డా.ఎన్.యస్.రఘురాం , సాంకేతిక సలహాదారుడు డా.సి.వి.స్వామి , డా.గణేష్ ఆచార్య ,డా.సతీష్ కృష్ణ ఎం.అన్నపూర్ణ ,డా.ఆర్. సాయి శృతి ల తోపాటు ఇతర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , వైద్య విద్యార్థులు , ఫ్యాకల్టీ , హెూమియో ప్రాక్టీషనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మే 1నుంచి సమ్మర్ వాలీబాల్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

## సమ్మర్ క్యాంప్ నిర్వాహకులు పీఈటి దేవయ్య

**తెలంగాణ వీణ రుద్రంగి**



జిల్లా యువజన మరియు క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో మే 1 నుండి 30 వరకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది కావున 14 సంవత్సరాల యువకులు యువతలు సమ్మర్ క్యాంపును సద్వినియం చేసుకోవాలని నిర్వాహకులు పి ఈ టి దేవయ్య సార్ తెలిపారు ఉదయం 5 నుండి 7 గంటల వరకు సాయంత్రం 5 నుండి 7 వరకుప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ క్యాంపును నిర్వహించడం జరుగుతుంది. కావున యువకులు యువతలు క్యాంపులు సద్వినం చూసుకోవాలి

# పదవ తరగతి ఫలితాలలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన చండూరు గాంధీజీ విద్యాసంస్థలు

**చండూరు ఏప్రిల్ 30 (తెలంగాణ వీణ):**

తెలంగాణ ప్రభుత్వం బుధవారం నాడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని గుడిసె అమూల్య తండ్రి సత్తయ్య, కోటయ్య గూడెం కు చెందిన విద్యార్థిని 590 /600 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్, జిల్లాస్థాయి మొదటి ర్యాంకును సాధించినది. అదే విధంగా పందిరి శివప్రియారెడ్డి 579/ 600, ధార హాసిని 577/600, ఉప్పల రేణుక 575/ 600, నకిరేకంటి హన్సిక 574/ 600,ఆవుల శివాని 574 /600, తుమ్మల నేహ శ్రీ 573/600, పెండెం శృతి 572/ 600, కుంటిగొర్ల అజయ్ కుమార్ 571/600, గడిపర్తి పూజా వైష్ణవి 571/ 600 మార్కులు సాధించారు. విద్యార్థులను బుధవారం గాంధీజీ విద్యా సంస్థల యందు జరిగిన అభినందన సభలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు శాలువాలతో సన్మానించి, మెమొంటోళ్లు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు 100% ఫలితాలతో అద్భుతమైనటువంటి ఫలితాలను సాధించిందని, ఈ ఫలితాల కోసం కృషిచేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గాంధీజీ విద్యాసంస్థలను చండూరు మున్సిపాలిటీ ప్రజలు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ

## పలు కీలక నిర్ణయాలు తీసుకున్న పోలీస్ శాఖ

## రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌ల ఏర్పాటు

## పలు పోలీస్ స్టేషన్ల పేర్లు మార్పు

## వివరాలు వెల్లడించిన సిపి సివి ఆనంద్

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త నిర్ణయాలు, వాటి వివరాలను నగర పోలీస్ కమిషన్ సివి ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ ను 35 సంవత్సరాల తర్వాత పోలీసు పునః వ్యవస్థీకరణ చేయడానికి ఉత్తర్వులు చేసారు. ఈ క్రమంలో పలువురు సిఐలను భారీగా బదిలీ చేశారు. కొత్త ఉత్తర్వుల ప్రకారం రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌లు (సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్), 11 కొత్త లా అండ్ ఆర్డర్ డివిజన్‌లు, ఒకటి అదనపు ట్రాఫిక్ జోన్ (ట్రాఫిక్ 3), మరో 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 71), 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 31) ఏర్పాటు చేసినట్లు- తెలిపారు. అలాగే నగరంలో ఉన్న 7 జోన్‌లకు 7 మహిళా పోలీస్ స్టేషన్‌లతో మహిళా భద్రతా విభాగం, ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్, ఐటీ-వింగ్, నార్కోటిక్స్ వింగ్ ఏర్పాటు చేసారు. ఈ మార్పుల కోసం అదనంగా 1200 మంది సిబ్బందిని మంజూరు చేసారు. గత 2 సంవత్సరాలుగా, పోలీసు స్టేషన్ హద్దులపై అలాగే కొత్త పోలీస్ స్టేషన్‌లకు వెళ్లడంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రజల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ట్రాఫిక్ పోలీసులకు, లా అండ్ ఆర్డర్ పోలీసులకు కొన్ని ప్రాంతాలలో అధికార పరిధిపై గందరగోళం ఉండటం, సైబర్ క్రైమ్ వింగ్‌ను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చర్చించి నివేదించడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మొత్తం హైదారాబాదు సిటీ పోలీసుకు మంజూరైన 17,020 మంది సిబ్బందిని అంతర్గత సర్దుబాటు, పునః కేటాయింపులు మార్పులతో ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మార్పుల వలన రాబోయే పదేళ్ల వరకు హైదరాబాద్ నగర పోలీసులు బాగా పనిచేయటానికి అనుకూలంగా ఉంటుందని సిపి తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసారు. ఇంతకు ముందు ఉన్న ఫిల్మ్‌నగర్ పిఎస్, మెహదీపట్నం పిఎస్ , గోల్కొండ పిఎస్ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఇప్పుడు కొత్తగా ఏర్పాటు- చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలు తొందరగా గుర్తు పట్టడానికి వారికి అనువుగా ఒకటి లా అండ్ ఆర్డర్ డివిజన్ పేరు, మూడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు స్థానికంగా ప్రసిద్ధి



చెందిన అలాగే స్థానిక సూచనలను ప్రతిబింబించేలా పేర్లు మార్చారు. గోల్కొండ డివిజన్‌ను ఇప్పుడు టోలిచౌకి డివిజన్ గాను, సెక్రటేరియట్ పిఎస్‌ను లేక్ పిఎస్‌గా ను, హుమాయున్ నగర్ పిఎస్‌ను మెహదీపట్నం పిఎస్ గాను, షాహినాయత్ గంజ్ పిఎస్‌ను గోషామహల్ పిఎస్‌గా పేరు మార్చారు. లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల హద్దులు ఉండాలని ప్రస్తుతము ఉన్న మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తీసేశారు. ఆగాగే ప్రస్తుతం ఉన్న లా ఆండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ల పరిధి ప్రకారం వాటికి సంబంధించిన ఏరియాల్లో పనిచేయడానికి ట్రాఫిక్ నాంపల్లి పీఎస్, ట్రాఫిక్ అంబర్‌పేట్ పీఎస్, ట్రాఫిక్ లంగర్ హౌస్ పీఎస్, ట్రాఫిక్ బహదూర్‌పుర పీఎస్, ట్రాఫిక్ నల్లకుంట పీఎస్‌ల పేర్లు మార్చి ట్రాఫిక్ గాంధీ నగర్ పీఎస్, ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ- పీఎస్, ట్రాఫిక్ కుల్సుంపుర పీఎస్, ట్రాఫిక్ ఛత్రినాకా పీఎస్, ట్రాఫిక్ సైదాబాద్ పీఎస్ లుగా పేర్లు మార్చారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏర్పాటు చేసారు. ఇందుకోసం ఒక ఇన్స్పెక్టర్, 8 సిబ్బంది ఏర్పాటు- చేయగా.. జువెనైల్ బ్యూరో యూనిట్ కు - ఒక ఇన్స్పెక్టర్ తో 7 మంది సిబ్బంది ఉంటారు అని తెలిపారు. అలాగే ప్రతి లా అండ్ ఆర్డర్ జోన్‌లో ఒక సైబర్ క్రైమ్ సెల్‌లను ఏర్పాటు- చేసారు. ప్రస్తుత, భవిష్యత్ పోలీసింగ్ అవసరాలకు తగిన విధంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు మంజూరైన సిబ్బంది సంఖ్యతో బలోపేతం చేశారు. పునర్వ్యవస్థీకరణలో జరిగిన మార్పులు అధికార పరిధి పటాలు, సంప్రదింపు, పోలీసు స్టేషన్ వివరాలు, పోలీస్ స్టేషన్ స్థానాలు త్వరలో హైదరాబాద్ సిటీ- పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడతాయని ఆనంద్ తెలిపారు.

# పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

**తెలంగాణ వీణ ఆలేరు ఏప్రిల్ 30**



తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మొత్తం 18 పాఠశాలలు ఉండగా 14 పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారు. అందులో ప్రభుత్వ పాఠశాలలు అయినటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాకలో 545 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు 542 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శారాజిపేట 537 , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీనివాసపురం 488, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరు 496 ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి అభినందనలు తెలియజేశారు.

# పాక్ ఆక్రమి కాశ్మీర్ స్వాధీనమే సమస్యకు పరిష్కారం

## బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయం

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(తెలంగాణ వీణ):**

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసకోవడమే కాశ్మీర్ సమస్యకు పరిష్కారమని భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పీఓకే ఎప్పటికీ భారత్‌దే అని మేఘనాథ్ దేశాయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిని దేశ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ స్పందించారు. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తాను నమ్ముతున్నానని అన్నారు. కశ్మీర్‌లో ఉన్న సమస్యల్ని శాశ్వతంగా పరిష్కరిస్తానని ప్రధాని ఇప్పటికే పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేరస్థులకు కఠిన శిక్ష విధించాలని తాము భారత్‌ను కోరుతున్నట్లు- బ్రిటన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉగ్రవాద నిర్మూలనలో న్యూఢిల్లీకి తాము ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపింది. పహల్గాం ఘటనకు వ్యతిరేకంగా ఇటీవల లండన్‌లో భారతీయులు నిరసన చేపడుతున్న సమయంలో అక్కడి పాకిస్థాన్ హైకమిషన్ అధికారి వారిని బెదిరిస్తున్నట్లు- ఉన్న వీడియో తమను ఆందోళనకు గురి చేసిందని తెలిపింది. దీనిపై విచారణ జరుపుతున్నామని వెల్లడించింది. ఇరుదేశాలతో తమకు సత్సంబంధాలు ఉన్నందున వారి మధ్య ఉద్రిక్తతలు చెలరేగాలని తాము కోరుకోవట్లేదని పేర్కొంది. కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకొని.. వారు ఎదుర్కొంటు-న్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడాన్ని భారత్-పాక్ తమ బాధ్యతగా భావించాలని సూచించింది.

# ప్రమాద బీమా చెక్కు అందజేత

**తెలంగాణ వీణ ఆలేరు ఏప్రిల్ 30**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన బండి సత్తయ్య ఇటీవల బావి దగ్గర పాము కాటుకు గురై చనిపోవడంతో వారికి జీవిత బీమా సంస్థ భువనగిరి శాఖ పాలసీదారులైనందున సాధారణ భీమా ప్రమాద బీమా కలిపి 2 లక్షల రూపాయల చెక్కును బీమా జోనల్ మేనేజర్ మురిగాడి లక్ష్మయ్య అతని భార్య నాగమణికి అందించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రమేష్ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు








# ఐపీఎల్‌కు ధోనీ గుడ్ బై చెప్పే సమయం వచ్చేసింది

## అడమ్ గిల్‌క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు




చెన్నై సూపర్ కింగ్స్ సీనియర్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ 43ఏళ్ల వయసులోనూ కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు. అయితే ధోనీ ఐపీఎల్? రిటైర్మెంట్?పై ఇప్పటికే అనేక సార్లు చర్చ జరిగింది. ఇదే ఆఖరి సీజన్ అంటూ గత రెండేళ్లుగా ధోనీ ఐపీఎల్ కెరీర్?పై ప్రచారం సాగుతోంది. కానీ, ఆ ప్రచారాలను కొట్టిపారేయడం, మళ్లీ కొత్త సీజన్?లో ధోనీ బరిలోకి దిగడం మామూలు విషయమైంది. తాజాగా అతడి ఐపీఎల్ కెరీర్?పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అడమ్ గిల్?క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్?కు ధోనీ గుడ్? బై చెప్పే సమయం వచ్చేసిందని గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్?కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని అన్నాడు. క్రికెట్?కు, ఐపీఎల్?కు ధోనీ ఒక ఐకాన్ లాంటివాడని చెప్పిన గిల్లీ, ఇందులో అతడు కొత్తగా నిరూపించుకోవాల్సిందేమీ లేదని పేర్కొన్నాడు.'క్రికెట్?లో ధోనీ కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. ఫ్యూచర్?లో ఏం చెయ్యాలో అతడికి తెలుసు. కానీ, వచ్చే ఏడాది ధోనీ ఐపీఎల్ బరిలోకి దిగాల్సిన అవసరం లేదు. ధోనీ నువ్వు ఓ ఛాంపియన్, వరల్డ్? క్రికెట్?కు ఐకాన్?లాంటివాడివి. లవ్? యూ' అని గిల్?క్రిస్ట్ పంజాబ్?తో మ్యాచ్ ముంగిట అన్నాడు.అయితే పలుమార్లు తన రిటైర్మెంట్ ప్రస్తావన రావడం వల్ల స్వయంగా ధోనీయే ఇటీవల దీనిపై స్పందించాడు. ఇప్పట్లో రిటైర్మెంట్ ప్రకటించేది లేదని అన్నాడు. 'ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి. ఇంకా ఆడాలా? వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల టైమ్ ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తుందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు కొనసాగుతాను' అని ధోనీ క్లారిటీ ఇచ్చేశాడు.కాగా, ప్రస్తుత సీజన్?లో చెన్నై పలవంగా ఆడుతోంది. తొమ్మిదింట రెండే విజయాలతో పాయింట్ల పట్టికలో చిట్ట చివరగా ఉంది. దీంతో ప్లేఆఫ్స్ చేరడం దాదాపు కష్టమే!



## ఇంగ్లాండ్ పర్యటనకు బోర్డు ప్లాన్

### రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లపై దృష్టి

ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత, టీం ఇండియా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్, దానికి ముందు జరిగే ఇండియా 'ఎ' పర్యటన కోసం బోర్డు ఆటగాళ్ల పేర్లను సిద్ధం చేసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, రోహిత్ శర్మ ఇండియా 'ఏ', టెస్ట్ జట్ల కోసం ఎంపిక చేసిన దాదాపు 35 మంది ఆటగాళ్ల షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. టెస్ట్ జట్టులో అతని స్థానం గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత ముఖ్యమైన పర్యటనలో అతన్ని కెప్టెన్సీ నుంచి తొలగించడానికి జట్టు సిద్ధంగా ఉందో లేదో సెలెక్టర్లు, బోర్డు ఇప్పటికీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది. బోర్డు ఇంగ్లాండ్ పర్యటనను ప్లాన్ చేయడం ప్రారంభించింది. మే రెండవ వారం నాటికి సెలెక్టర్లు జట్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలెక్టర్లకు అతిపెద్ద తలనొప్పి ఏమిటంటే, 5 లేదా 6వ స్థానంలో స్థిరమైన మిడిల్ ఆర్డర్ టెస్ట్ బ్యాట్స్‌మన్‌ను కనుగొనడమే. ఈ స్థానానికి సెలెక్టర్లు రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లను చూస్తున్నారంట. మే 25న ఐపీఎల్ ముగిసిన వారం తర్వాత ప్రారంభం కానున్న ఇండియా 'ఎ' సిరీస్‌లో వీరిద్దరినీ రంగంలోకి దింపే ఛాన్స్ ఉంది. ఆసక్తికరంగా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లను ఇంకా షార్ట్‌లిస్ట్‌లో చేర్చలేదంట. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం- ఈ సిరీస్ సమయంలో బలమైన కెప్టెన్ అవసరమని బోర్డు భావిస్తున్నందున రోహిత్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇది ఆస్ట్రేలియా పర్యటన వలె కష్టంగా ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ సామర్థ్యంపై జట్టు యాజమాన్యం చాలా తక్కువ నమ్మకం చూపించింది. నాయర్, పాటిదార్ రెడ్ బాల్ ఆటగాళ్ళు, మంచి ఫామ్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఒకరు ఇండియా 'ఎ' జట్టులో ఉంటారని భావిస్తున్నారు. అయ్యర్ విషయానికొస్తే, టెస్ట్ క్రికెట్‌లో అతని పేలవమైన ప్రదర్శన ఆధారంగా గత సంవత్సరం అతనిని తొలగించారు. తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.

## కుల్దీప్, రింకూ 'చెంపదెబ్బ' కాంట్రవర్సీ..

అంటే ఉత్కంఠ మ్యాచ్?లే కాదు, కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత సీజన్?లోనూ దిల్లీ క్యాపిటల్స్- కోల్?కతా నైట్?రైడర్స్? మ్యాచ్?లో అనూహ్య ఘటన జరిగింది. ఈ మ్యాచ్ అనంతరం దిల్లీ ప్లేయర్ కుల్దీప్, కేకేఆర్ ఆటగాడు రింకూ సింగ్?ను రెండుసార్లు చెంపపై కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కుల్దీప్ చర్యలపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అని కామెంట్ చేస్తున్నారు.ఈ క్రమంలో దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తాజాగా ఈ కాంట్రవర్సీకి చెక్ పెట్టింది. ఈ ఇద్దరూ కలిసి ఉన్న వీడియో ఒకటి షేర్ చేసింది. ఈ వీడియోలో రింకూ- కుల్దీప్ హార్ట్ సింబల్స్?తో కెమెరాకు ఫోజు ఇస్తూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా ఈ వీడియోకు ఓన్లీ ప్యార్ (ప్రేమ) అంటూ దిల్లీ క్యాపిటల్స్? క్యాప్షన్ కాసుకొచ్చింది. దీంతో నెటిజన్లు కూల్ అవుతున్నారు.మ్యాచ్ ముగిసిన తర్వాత కుల్దీప్- రింకూ సహా ఇతర ప్లేయర్లు కలిసి స్టేడియంలో మాట్లాడుకుంటున్నారు. అప్పటిదాకా నవ్వుతూ సరదాగా మాట్లాడిన కుల్దీప్ ఉన్నట్టుండి రింకూపై ఓ చెంప దెబ్బ వేశాడు. ఏం జరిగిందో తెలియని కోల్‌కతా ప్లేయర్ రింకూ ఆశ్చర్యానికి లోనయ్యాడు. ఆయినప్పటికీ ఈ విషయాన్ని తాను ఫన్నీగానే తీసుకున్నాడు. అయితే వెంటనే కుల్దీప్ మరోసారి కొట్టడం వల్ల రింకూ అసహనానికి లోనైనట్లు ఆ విడియోలో కన్పించింది.కాగా, మ్యాచ్ విషయానికొస్తే కోల్?కతా 14 పరుగుల తేడాతో నెగ్గింది. 205 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిల్లీ ఓవర్లన్నీ ఆడి 190-9 పరుగులకే పరిమితమైంది. ?డూప్లెసిస్ (62), అక్షర్ పటేల్ (43) రాణించారు. చివర్లో విప్రజ్ నిగమ్ (39) పోరాడినా ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ చక్రవర్తి 2, అనుకుల్ రాయ్, వైభవ్, రస్సెల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కోల్?కతా 20 ఓవర్లలో 204-9 స్కోర్ చేసింది. రఘువంశీ (44), రింకూ సింగ్ (36) రాణించారు. గుర్బాజ్ (26), నరైన్ (27) వేగంగా ఆడారు.




## అఫ్రిది వ్యాఖ్యలపై చలరేగిన వివాదం



సోషల్ మీడియాలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది- టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ మాటల యుద్ధం వైరల్‌గా మారింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూ- కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై అఫ్రిది భారత సైన్యం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది.దాడి తర్వాత అఫ్రిది ఒక పాకిస్థాన్ న్యూస్ ఛానెల్‌లో వింత వాదన చేశాడు. భారత సైన్యం తమ సొంత ప్రజల మరణాలకు పరోక్షంగా బాధ్యత వహించిందని, ఈ ఘటనకు సైన్యం ఆ ప్రాంతంలో లేకపోవడమే కారణమని అన్నాడు. కశ్మీర్‌లో 800,000 మంది సైన్యం ఉన్నప్పటికీ, వారు దాడిని నిరోధించడంలో విఫలమయ్యారని పేర్కొన్నాడు. భారతదేశం తరచుగా ఇటువంటి ఘటనలకు ఆధారాలు లేకుండా పాకిస్థాన్‌ని నిందిస్తుందని, భారతదేశంలో పటాకులు పేలినా, పాకిస్థాన్‌ని నిందిస్తారని అఫ్రిది ఆరోపించాడు. అతడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ క్రమంలోనే శిఖర్ ధావన్ స్పందించాడు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కథనాన్ని ఉటంకిస్తూ, నిరాధారమైన ప్రకటనలు చేయడం మానేయమని సూచించాడు. ధావన్ 1999 కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదేశం సాధించిన విజయాన్ని గుర్తు చేశాడు. 'కార్గిల్ మే భీ హరయా థా, ఆల్రెడీ ఇత్నా గిరే హుయే హెూ ఔర్ కిత్నా గిరోగే, బేవాజా కామెంట్స్ పాస్ కర్నే సే అచా హై అప్నే దేశ్ కీ తారక్కీ మై దిమాగ్ లగావో ఏ%ూాటతీఅఎఋాటటఅఎఋుశ్రీ%. హుమేన్ హమారీ ఇండియన్ ఆర్మీ పర్ జాయ్ భారత్! గర్వా మాతా గర్వా!' (కార్గిల్‌లో కూడా మేము మిమ్మల్ని ఓడించాం. మీరు ఇప్పటికే చాలా కిందికి దిగజారిపోయారు, మీరు ఇంకా ఎంత కిందికి వెళతారు? అనవసరమైన వ్యాఖ్యలు చేయడానికి బదులుగా, మీ దేశ పురోగతిపై దృష్టి పెట్టండి. మన భారత సైన్యం పట్ల మాకు చాలా గర్వంగా ఉంది)' అని పోస్ట్ చేశాడు.శిఖర్ ధావన్ స్పందనపై అఫ్రిది ఎక్కువసేపు మౌనంగా ఉండలేదు. తన సోషల్ మీడియా %శ% (గతంలో ట్విట్టర్) హ్యాండిల్‌లో వ్యంగ్యంగా సమాధానమిచ్చాడు. 'చౌరో జీత్ హార్ కో, ఆవో తుమ్హే చాయ్ పిలాట హూన్ శిఖర్. చఫెంటాస్టిక్టీయా' అని పోస్ట్ చేశాడు. అంటే 'గెలవడం లేదా ఓడిపోవడం మర్చిపో. రండి శిఖర్, నేను మీకు టీ అందిస్తాను' అని చెప్పాడు.ఈ వ్యాఖ్య 2019లో భారత వైమానిక దళ పైలట్ అభినందన్ వర్ధమాన్‌ను పాకిస్థాన్ బంధించిన ఘటనను సూచిస్తూ చేసిన అవమానంగా అనిపించింది. అప్పుడు విచారణ సమయంలో, అభినందన్ ప్రశాంతంగా 'టీ అద్భుతంగా ఉంది' అని అన్నాడు. ఇది ఒత్తిడిలో భారతీయుడి ధైర్యం , ప్రశాంతతకు ప్రతీకగా మారింది. చాలా మంది సోషల్ మీడియా వినియోగదారులు అఫ్రిది 'చఫెంటాస్టిక్టీయా' కామెంట్‌ను ఆ ఘటనకు సూచనగా చూశారు. అఫ్రిది ఉద్దేశపూర్వకంగా మాట్లాడాడని విమర్శించారు.

# పాక్ పట్ల బంగ్లాదేశ్ సానుభూతి!

## మే నెలలో పాకిస్థాన్‌లో బంగ్లాదేశ్ జట్టు పర్యటన




ఒకవైపు పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత 28 మంది అమాయకుల హత్యలకు ప్రతిస్పందించడానికి భారత్ సిద్ధమవుతుండగా.. మరోవైపు పాకిస్థాన్ ప్రపంచం నుంచి ఒంటరిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. కనీసం క్రికెట్ ఆడేందుకు ఏ పెద్ద జట్టు కూడా పాకిస్థాన్‌లో పర్యటించాలని నిర్ణయించుకోదు. ఇంతలో బంగ్లాదేశ్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పట్ల సానుభూతి చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్ జట్టు మే నెలలో పాకిస్థాన్‌లో పర్యటిస్తుందని పీసీబీ ప్రకటించింది.ఈ సిరీస్ మే 25 నుంచి జూన్ 3 వరకు ఫైసలాబాద్, లాహోర్‌లలో జరుగుతుంది. ఈ సిరీస్ మొదట్లో ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్(%ఫ్టీూ%) కింద మూడు వన్డేలు, మూడు టీ20లను కలిగి ఉండాలని షెడ్యూల్ చేయబడింది. కానీ ఇప్పుడు 5 టీ20లు ఆడనున్నట్లు నిర్ణయించబడిందని.. ఈ సిరీస్ ఎఫ్టీపీలో భాగమని పీసీబీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో మొదట వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఉండేవి.అయితే వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని వన్డేలకు బదులుగా మరో రెండు టీ20 మ్యాచ్‌లను నిర్వహించడానికి రెండు బోర్డులు పరస్పరం అంగీకరించాయి. 17 సంవత్సరాల విరామం తర్వాత ఇక్బాల్ స్టేడియం అంతర్జాతీయ క్రికెట్‌ను స్వాగతించనుంది. 1978, 2008 మధ్య ఇక్కడ 24 టెస్ట్ మ్యాచ్‌లు, 16 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. ఈ చారిత్రాత్మక వేదికలో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఏప్రిల్ 2008లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ మధ్య వన్డే మ్యాచ్ జరిగింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో మొదటి ఛాంపియన్స్ వన్డే కప్, గత నెలలో జాతీయ టీ20 కప్‌ను ఈ మైదానంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సిరీస్‌లోని మొదటి, రెండో టీ20 మ్యాచ్‌లు మే 25, 27 తేదీలు ఇక్బాల్ స్టేడియంలో జరుగుతాయి. మిగిలిన మూడు టీ20 మ్యాచ్‌లు మే 30, జూన్ 1, 3 తేదీలలో లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరుగుతాయి. బంగ్లాదేశ్ జట్టు మే 21న పాకిస్థాన్ చేరుకుంటుంది. మే 22 నుంచి 24 వరకు ఇక్బాల్ స్టేడియంలో శిక్షణా సెషన్లలో పాల్గొంటుంది.

**పాకిస్థాన్-బంగ్లాదేశ్ జట్ల మధ్య మ్యాచ్ షెడ్యూల్ ఇలా..**

**మే 25 - మొదటి టీ20 మ్యాచ్: పాకిస్తాన్ - బంగ్లాదేశ్, ఇక్బాల్ స్టేడియం, ఫైసలాబాద్-మే 27 - రెండో టీ20 మ్యాచ్: పాకిస్తాన్ - బంగ్లాదేశ్, ఇక్బాల్ స్టేడియం, ఫైసలాబాద్**

**మే 30 - మూడో టీ20 మ్యాచ్: పాకిస్థాన్ బంగ్లాదేశ్, గడాఫీ స్టేడియం, లాహోర్-జూన్ 1 - నాలుగో టీ20 మ్యాచ్: పాకిస్థాన్ బంగ్లాదేశ్, గడాఫీ స్టేడియం, లాహోర్-జూన్ 3 - ఐదో టీ20 మ్యాచ్: పాకిస్తాన్ బంగ్లాదేశ్, గడాఫీ స్టేడియం, లాహోర్**



తెలంగాణ వీణ

సినిమా

గురువారం 01 మే 2025







# నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా

## శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం -ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు.

# నాని హిట్ మూవీకి టిక్కెట్ల రేట్లు పెంపు



నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్ లలో రూ.75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. మూవీ విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి. ఆ తర్వాత మామూలు ధరలకే టికెట్లు- అందుబాటు-లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి జీవో నిన్ననే వస్తుందని అంతా అనుకున్నారు. కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అయింది. ఇప్పుడు జీవో రావడంతో మూవీ అడ్వాన్స్ బుక్ మై షోలో ఓపెన్ అయ్యాయి. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో దీన్ని తెరకెక్కించారు. ఇటు తెలంగాణలో మాత్రం టికెట్ల రేట్లు పెంచట్లేదు.

# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.



# భారీ బడ్జెట్ చిత్రాలతో లాభం లేదు

## గతానుభవాలతో అడుగేస్తున్న మోహన్ లాల్

భారీ బడ్జెట్ అండ్ ప్రయోగాత్మక చిత్రాలు చేసి దెబ్బతిన్నాడు మోహన్ లాల్. మాల్కోటై వాలిబన్, దర్శకత్వం వహించిన బర్రోజ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలయ్యాయి. బర్రోజ్ ఒక్కటే వంద కోట్లకు పైగా నష్టాన్ని తెచ్చిపెట్టింది. రూ. 150 కోట్ల పెట్టి బొమ్మ తీస్తే రూ. 20 కోట్లను కూడా రాబట్టుకోలేకపోయింది. ఈ రెండు ఫ్లాపులతో కాస్తంత తడబడిన మాలీవుడ్ స్టార్ హీరోను మళ్లీ ట్రాక్ ఎక్కించింది లూసిఫర్ 2 ఎంపురన్.మార్చి 27న రిలీజైన ఎంపురన్ ఓవరాల్‌గా రూ. 260 కోట్లకు పైగా కలెక్ట్ చేసి మాలీవుడ్ చరిత్రలోనే హయ్యెస్ట్ గ్రాసర్ గా సరికొత్త రికార్డును సృష్టించింది. ఇప్పుడు లేటెస్ట్‌గా నెల రోజుల గ్యాప్‌లోనే వచ్చిన తుడరుమ్ కూడా హిట్ కొట్టేసింది. 15 ఏళ్ల తర్వాత లాలట్టన్‌తో జోడీ కట్టింది సీనియర్ బ్యూటీ- శోభన. దృశ్యం తరహాలోనే ఇది కూడా ఫ్యామిలీ అండ్ రివేంజ్ డ్రామాగా తీసుకువచ్చాడు డైరెక్టర్ తరుణ్ మూర్తి. ఏప్రిల్ 25న రిలీజైన తుడరుమ్ దూసుకెళుతోంది. ఇప్పుడు వంద కోట్ల క్లబ్‌లోకి జాయిన్ అవుతోంది. ఎంపురన్, తుడరుమ్ హిట్లతో మాల్కో-టై వాలిబన్, బర్రోజ్ లెక్కలు సరిచేసినట్లయ్యింది మోహన్ లాల్. ప్రయోగాల కంటే సింపుల్ ఫ్యామిలీ మ్యాన్ గెటప్‌లోనే కోట్లు కొల్లగొడుతున్నాడు. అందులోనూ తక్కువ బడ్జెట్ చిత్రాలే కాసుల వర్షం కురిపిస్తున్నాయి. లూసిఫర్ 2 సుమారు రూ. 150 కోట్లు ఖర్చుపెట్టగా తెచ్చింది రూ. 260 కోట్లే. కానీ తుడరుమ్ పై రూ.30 కోట్లలోపే బడ్జెట్ కేటాయించగా రూ. 100 క్లబ్‌లోకి చేరింది. ఈ లెక్కన చూస్తే తుడరుమ్ మెరుగైన లాభాల్ని చూసింది. ఇక తెలుగులో కూడా బ్రేక్ ఇవెన్ అయింది.




# జైలర్-2లో రజనీతో బాలయ్య కోలీవుడ్‌లో తాజా చర్చ



జనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written